మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :212 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 30-12-2024 పేజీలు :4 వెల : 2రూ


## సంక్రాంతికే రైతు భరోసా..



**నమస్తే హైదరాబాద్ :** రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సంక్రాంతికి రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. ఆ దిశగా స్పీడ్ పెంచుతోంది. దానిలో భాగంగానే.. రైతు భరోసాపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ మరోసారి సమావేశమైంది. సచివాలయంలో జరిగిన ఈ భేటీకి సబ్ కమిటీ సభ్యులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. రైతు భరోసా విధివిధానాలపై కేబినెట్ సబ్‌కమిటీ గంటన్నరపాటు చర్చించింది. సంక్రాంతికే రైతు భరోసా ఇవ్వాలని మంత్రి వర్గం సబ్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసింది. అయితే.. రైతు భరోసా విధివిధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది..అయితే.. సాగు భూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న రేవంత్ సర్కార్.. ఎన్ని ఎకరాల వరకు అమలు చేయాలనే విషయంపై మాత్రం క్లారిటీకి రాలేకపోతోంది. ఈ క్రమంలోనే.. మరోసారి సమావేశమై రైతు భరోసాపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ సబ్‌కమిటీ డిసైడ్ అయింది. అయితే.. టాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా అనర్హులుగా ప్రకటించాలని సూచనప్రాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది..

ఇక.. సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఫిక్స్ అయింది. ఈ క్రమంలోనే.. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలని, ఎవరికి ఇవ్వొద్దనే దానిపై ఫోకస్ పెట్టింది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి డేటా సేకరిస్తోంది. తాజాగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ భేటీ అయింది. అయితే.. మరోసారి సమావేశం కావాలని డిసైడ్ అయిన నేపథ్యంలో రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ ఎలాంటి రిపోర్ట్ ఇస్తుందనేది ఆసక్తి రేపుతోంది.

### మన్ కీ బాత్‌లో అక్కినేని నాగేశ్వరరావుపై
## ప్రధాని మోదీ ప్రశంసలు..



**నమస్తే హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై ప్రశంసల జల్లులు కురిపించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలకు తగిన స్థానం కల్పించి టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. మానవతా విలువలను కూడా ఆయన చాటారని అన్నారు. టాలీవుడ్‌కు %ూచీ=%

2లో

## ఆ మాత్రం ఆగలేవా ఏంటి..!



**నమస్తే హైదరాబాద్ :** ఓ పెళ్లి వేడుకలో వింత ఘటన ఎదురైంది. పెళ్లి విందు చపాతీలు వడ్డించడం ఆలస్యమైనందుకు ఓ వరుడు, అతడి కుటుంబ సభ్యులు వధువు కుటుంబీకులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహించారు. అంతేకాదు ఏకంగా పెళ్లినే రద్దు చేసుకుని పెళ్లి మండపం నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని చందౌలీ జిల్లాలో చోటు చేసుకుంది. ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోతున్నారు. పెళ్లి పీటలమీద నుంచి వెళ్లిపోయిన వరుడు అనంతరం మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. దీంతో వధువు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.డిసెంబర్ 22వ తేదీన తన కుటుంబం, బంధువులతో కలిసి వరుడు మెహతాబ్ పెళ్లి ఊరేగింపుగా హమీద్‌పూర్ గ్రామానికి చేరుకున్నాడు. అయితే పెళ్లి భోజనం వడ్డించారు. అయితే ఇందులో చపాతీలు వడ్డించడం ఆలస్యం కావడంతో వరుడు, అతడి కుటుంబ సభ్యులు వారిపై ఆగ్రహించారు. దీంతో వధువు కుటుంబ సభ్యులు వారిని నచ్చజెప్పినా ఎంతకి

2లో

## రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ విజ్ఞప్తులకు కేంద్రం పాజిటివ్‌గా రియాక్ట్ అయ్యింది. ఈమేరకు నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ మార్గానికి శ్రీకారం చుట్టింది కేంద్ర ప్రభుత్వం. నార్త్ పార్ట్‌కి టెండర్ల ప్రక్రియకు కేంద్రం టెండర్స్ పిలిచింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగు రోడ్డు నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పురోగతి లభించింది. ఈ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మించాలని నిర్ణయించగా.. ప్రస్తుతం ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం టెండర్స్ కాల్ ఫర్ చేసింది. నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ మార్గానికి కేంద్రం టెండర్స్ పిలిచింది. రీజినల్ రింగు రోడ్డు నార్త్ పార్టులో భాగంగా.. సంగారెడ్డిలోని గిమ్మాపూర్ నుంచి యాదాద్రి వరకు నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ మార్గం నిర్మాణానికి టెండర్స్ పిలిచింది.

మొత్తం 4 భాగాలుగా రోడ్డు నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా శాఖ టెండర్లను పిలిచింది. 5వేల 555 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన పనులకు కేంద్రం టెండర్లను పిలిచింది. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్న కేంద్రం.. రెండు సంవత్సరాల్లో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నిబంధన కూడా పెట్టింది. డిసెంబర్ 27 నుంచే టెండర్ల ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. టెండర్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 14. ఇక అదేరోజు టెండర్లు తెరవనున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. 2017 లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా అనేకసార్లు కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు సమర్పించారు. దీంతో కేంద్ర ట్రిపుల్ ఆర్ నిర్మాణాన్ని వేగవంతం చేసింది. ముందుగా సంగారెడ్డి జిల్లా గిర్మ్‌పూర్ గ్రామం నుంచి రెడ్డిపల్లి గ్రామం వరకు 34.518 కిలోమీటర్లు.. రెడ్డిపల్లి గ్రామం నుండి ఇస్లాంపూర్ గ్రామం వరకు 26 కిలోమీటర్లు.. ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్లు.. ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాయగిరి వరకు 43 కిలోమీటర్లు.. మొత్తం 161.5 కిలోమీటర్ల పొడవు రోడ్డు నిర్మాణానికి కేంద్రం టెండర్లు పిలిచింది. ఇప్పటికే ఈ మార్గంలో తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ పనులు కూడా చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పుడు టెండర్లకు కేంద్రం పిలుపివ్వటంతో.. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ముందడగు పడ్డట్టయింది.

## నిరుద్యోగులకు తీపికబురు.




**నమస్తే హైదరాబాద్ :** రైల్వే ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రైల్వేశాఖ అదిరిపోయే న్యూస్ చెప్పింది. భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (%==దీ%) దేశ వ్యాప్తంగా అన్ని రైల్వే జోన్లలో దాదాపు 32,438గ్రూప్-డి పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు ఈ పోస్టులకు సంబంధించి షార్ట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. దీనిలో పాయింట్స్‌మన్, అసిస్టెంట్, ట్రాక్ మెయింటెయినర్, అసిస్టెంట్, అసిస్టెంట్ లోకో షెడ్, అసిస్టెంట్ ఆపరేషన్స్ వంటి తదితర పోస్టులు ఉన్నాయి. పదో తరగతి, ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఈ పోస్టులకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జనవరి 23, 2025వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. దరఖాస్తులకు తుది గడువు ఫిబ్రవరి 22వ తేదీతో ముగుస్తుంది. అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గోరఖ్‌పూర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్.. ఆర్‌ఆర్‌బీ రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేస్తారు.ట్రాఫిక్, ఇంజినీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు. పదో తరగతి, సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణత పొందిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే అభ్యర్థులు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై

2లో

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ఖరారు..



**నమస్తే హైదరాబాద్ :** గత అసెంబ్లీ ఎన్నికల(2020) సమయంలో జనవరి 14న నోటిఫికేషన్ జారీ అవ్వగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఓట్ల లెక్కింపు జరిగింది. ఈసారి కూడా కాస్త అటూఇటుగా తేదీలు ఖరారయ్యే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. కాబట్టి ఈ ఏడాది జరగబోయే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (%జదీూజు%) పరీక్షల తేదీలతో ఎన్నికల తేదీలకు ఇబ్బంది కలుగకుండా కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.ఢిల్లీ అసెంబ్లీ

2లో

## సాంఘిక ఆర్థిక అసమానతలు, వివక్షత లేని సమ సమాజం కోసం పాటుపడడమే మహనీయులకు మనమిచ్చే ఘన నివాళి - మందకృష్ణ మాదిగ

- అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 ను వరల్డ్ నాలెడ్జ్ డే గా ఐక్య రాజ్య సమితి గుర్తించింది
- భారతదేశానికి ఐదు దశాబ్దాల పాటు సేవలందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్
- సమాజంలో ఉన్న అన్ని వర్గాల సమస్యల కోసం ఎమ్మార్పీఎస్ పోరాడుతుంది
- వేయి గొంతుకలతో మాదిగల పాట లక్ష డప్పులతో మాదిగల గుండె చప్పుడు మహాసభను విజయవంతం చేయాలి




నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 29) సాంఘిక ఆర్థిక అసమానతలు, వివక్షతలు లేని సమ సమాజం కోసం పాటుపడడమే మహనీయులకు మనమిచ్చే ఘన నివాళులు అని మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజును పురస్కరించుకొని ఏప్రిల్ 14 ను ఐక్యరాజ్యసమితి వరల్డ్ నాలెడ్జ్ డే గా గుర్తించిందని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క గొప్పతనం ఎల్లలు దాటి ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిందని ఆయన గొప్పతనాన్ని కీర్తించారు. అదేవిధంగా బాబు జగ్జీవన్ రామ్ ను అవమానించడానికి ఒక సామాజిక వర్గం తయారైందని అన్నారు. ఈ దేశానికి ఎక్కువ కాలం సేవ చేసిన వారు బాబు జగ్జీవన్ రామని, స్వాతంత్ర ఉద్యమంలో అటు గాంధీతో,రాజ్యాంగం రాసే సమయంలో ఇటు అంబేద్కర్ తో కలిసి పని చేశారని అన్నారు. చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న దళిత నాయకుడని, దళితులకు బహుజనులకు రిజర్వేషన్ కావాలనే సమయంలో అంబేద్కర్ తో బాబు జగ్జీవన్ రామ్, హెచ్ జె ఖండేకర్ లు కలిసి రిజర్వేషన్ కోసం పోరాటం చేశారని అన్నారు. ఐదు దశాబ్దాలు దేశం కోసం సేవ చేషారని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసే సమయంలో ఎఫ్ సి ఐ గోదాములు ఏర్పాటు చేశారని,చౌక దుకాణాలు,పోస్ట్ ఆఫీస్ లు రైల్వే అభివృద్ధి, నాగార్జునసాగర్ ను నిర్మిస్తున్న సమయంలో డ్యామును పర్యవేక్షించారని, రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పాకిస్థాన్ ను ఓడించి బంగ్లాదేశ్ నిర్మించాడని అందుకు బంగ్లాదేశ్ అత్యంత ఉన్నత పురస్కారం అందుకున్నారని కొనియాడారు. దేశం కోసం ఎంతో గొప్పగా సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ ని అవమానించడం సరికాదని అన్నారు.మహనీయుల ఆలోచనలు, ఆచరణలో మనం నడవాలని,వాళ్ళని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటికీ చాలా రకాలుగా వివక్షత కొనసాగుతున్నదని ఆర్థిక వివక్షత, సాంఘిక వివక్షత, అసమానతలు కొనసాగుతున్నాయని, ఈ అసమానతలు నిర్మూలించడానికి, సమ సమాజం కోసం మనం పాటుపడడమే వాళ్లకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అది మాటలతో కాదు ఆచరణతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా మనమందరం పాటు పడాలని పిలుపునిచ్చారు. కులాలు మతాలు మనం తయారు చేసుకున్నవని సమాజంలో ఉన్న అన్ని వర్గాల సమస్యల కోసం గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీ తీసుక రావడం కోసం, వికలాంగుల పెన్షన్ పెంచడం కోసం, వృద్ధాప్య, వితంతు పెన్షన్స్ పెంచడం కోసం ఎంఆర్పీఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించిందని , రేషన్ కోటాను నాలుగు కేజీల నుండి ఆరు కేజీలు పెంచడానికి ఎమ్మార్పీఎస్ ఎన్నో ఉద్యమాలు చేసిందని తెలియజేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే రిజర్వేషన్ ఫలాలు అందరికి అందాలనే ఉద్దేశంతో ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. అన్ని రాష్ట్రాల కమిషన్లు, రాష్ట్రపతులు, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు చెప్పినా, దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉన్నప్పటికీ కూడా మాలలు ఏబిసిడి వర్గీకరణకు అడ్డపడుతున్నారని అన్నారు. ఈ క్రమంలో వేయి గొంతుకలతో మాదిగల పాట లక్ష డబ్బులతో మాదిగల గుండె చప్పుడు 2025 ఫిబ్రవరి 3 మహాసభను ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తుందని, సాంస్కృతిక ఉద్యమం వాయిద్యాలతో ప్రపంచాన్ని ఆకర్షించే ఉద్దేశంతో జరుగుతుందని ఈ మహాసభకు ఇంటికి ఒక డప్పు తో ప్రతి ఒక్కరు హైదరాబాద్ కు వచ్చి సభను విజయవంతం చేసి మాదిగల ఐక్యతను చాటాలని రాబోయే వంద తరాల కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం ఈ సభను విజయవంతం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉన్నత ఉద్యమ మండల వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇంటికాల పురుషోత్తం మాట్లాడుతూ మాదిగలు చదువుకు దూరం అవుతున్నారని చదివే మనలను ఉన్నత స్థితిలో నిలబెడుతుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన యుద్ధనౌక ఏపూరు సోమన్న,బండి సాయన్న, చిప్పలపల్లి సోమశేఖర్ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు, ఈటూరు మాజీ ఎంపిటిసి రాజగోపాల్ రెడ్డి, బాల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు %ఉ% కోఆర్డినేటర్ కందుకూరు సోమన్న, పేరాల యాదగిరి, చింతలపాడు చిన్న శ్రీరాములు, ఒంగూరు దామోదర్, యాతాకుల రాజయ్య,బొజ్జ సైదులు,సునీల్ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సుదర్శన్ నిర్వాహకులు పేరాల పూలమ్మ - సోమయ్య,కవులు కళాకారులు ఈటూరు గ్రామ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ,రాష్ట్ర జిల్లా స్థాయి ముఖ్య నాయకులు ఈటూరు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





నాగారం, నమస్తే హైదరాబాద్: (డిసెంబర్ 29) నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండపైన బౌద్ధ క్షేత్రాన్ని పరిశీలించి మ్యూజియంలోని బౌద్ధ సంపదను పరిశీలించి బుద్ధుని చరిత్ర ను ఆర్కియాలజీ ఏడిని అడిగి తెలుసుకున్నారు. ఫణిగిరి క్షేత్రం అద్భుతమైన బౌద్ధ సంపాదన కలిగి ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆయన వెంట ఆర్కియాలజీ ఏడి నాగలక్ష్మి సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి ఎస్సై ఐలయ్య కానిస్టేబుల్స్ ఎల్లయ్య నరసింహారావు దుర్గ ప్రసాద్ బౌద్ధ క్షేత్ర సిబ్బంది యాకయ్య కార్తీక్ వీరయ్య తదితరులు ఉన్నారు.

## కార్ల్ బాడ్మింటన్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి




మేడిపల్లి, నమస్తే హైదరాబాద్ :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీలో కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమీ 3వ వార్షికోత్సవ వేడుకలను నిర్వాహకులు మూలే నళిని మధుసూదన్, అవినాష్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి హాజరైనారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని, క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవచ్చని అన్నారు.

ఇక్కడ శిక్షణ పొందిన వారు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా తయారు కావాలని అకాంక్షించారు.

అదేవిధంగా కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమీ లో శిక్షణ పొంది తెలంగాణ అండర్ 11 ఛాంపియన్ షిప్ లో పాల్గొని కాంస్య పథకం సాధించిన అయాన్ మరియు కిషోర్ గార్లను అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం 2024 3వ వార్షికోత్సవ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కోచ్ లు - సురేష్, దీప్తి షాలిని, కోచ్ లు, శ్యామ్ మరియు డివిజన్ కాలని ల పెద్దలు,వాసులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## రక్తదానం ప్రాణదానంతో సమానం -గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

ధర్మసాగర్ డిసెంబర్ 29 నమస్తే హైదరాబాద్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని డీసీసీబీ డైరెక్టర్, ధర్మసాగర్ మండల ప్రాథమిక వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జనవరి 1న ఆయన పుట్టినరోజు సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుష్మిత గార్డెన్ లో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి రక్తదాతలకు సర్టిఫికేట్ లు, పండ్లు, రసాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం ఉన్నతమైనదని అన్నారు.






మీరు చేసే రక్తదానం ఒకరి ప్రాణాలను కాపాడుతుందని అలాంటి సందర్భాల్లో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా ఇంతమంది రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మెగా శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన సుమారు 100 మంది దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సినిమా



## ఈ ఏడాది హిట్టు కొట్టిన డైరెక్టర్స్ వీళ్లే..



ఈ సంవత్సరం చాలా మంది డైరెక్టర్లకు సక్సెస్ ఫుల్ ఇయర్ అయ్యింది. 2024లో బాక్సాఫీస్ వద్ద అనేక సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎలాంటి అంచనాలు లేకుండా చిన్న సినిమాలుగా విడుదల థియేటర్లలు సూపర్ సక్సెస్ అయిన సినిమాలు అనేకం. అటు కొత్త దర్శకులకు ఈ ఏడాది కలిసి వచ్చింది. భారీ బడ్జెట్ చిత్రాలు రిలీజై మంచి వసూళ్లు రాబట్టాయి. మరోవైపు వచ్చే ఏడాది సైతం భారీ బడ్జెట్ స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో సక్సెస్ అయిన డైరెక్టర్స్ ఎవరో తెలుసుకుందామా. ఈ ఏడాది చివర్లో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ సుకుమార్. డిసెంబర్ 5న విడుదలైన పుష్ప 2 దాదాపు రూ. 1700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సత్తా చాటింది. ఇందులో అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటించిన సంగతి తెలిసిందే. ఇక అంతకు ముందు డైరెక్టర్ నాగ్ అశ్విన్ రూపొందించిన కల్కి 2898 ఏడీ సినిమా రికార్డ్స్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ సైన్స్ ఫిక్షన్ సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. అలాగే ఈ ఏడాది ప్రారంభంలోనే సూపర్ హిట్ అందుకున్నారు డైరెక్టర్ ప్రశాంత్ వర్మ. యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో ఆయన తెరకెక్కించిన హనుమాన్ సినిమా భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి బరిలో నిలిచిన ఈ సినిమా రూ. 300 కోట్లు రాబట్టింది. అలాగే లక్కీ భాస్కర్ సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు వెంకీ అట్లూరి. మలయాళీ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈసినిమా స్టోరీ, డైరెక్షన్ చూసి వెంకీ అట్లూరిపై ప్రశంసలు కురిపించారు.

మరోవైపు యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ఖాతాలో భారీ హిట్టు పడింది. ఈ ఏడాది ఆయన నటించిన క సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాకు సుజిత్, సందీప్ దర్శకత్వం వహించారు. మొదటి సినిమాతోనే విజయం సాధించారు ఈ ఇద్దరు. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీతో దర్శకుడిగా సాలిడ్ కంబ్యాక్ ఇచ్చాడు డైరెక్టర్ కొరటాల శివ. అలాగే కీరవాణి కొడుకు హీరోగా నటించిన మత్తు వదలరా 2 సినిమా హిట్ కావడంతో దర్శకులుగా రితేశ్ సక్సెస్ అయ్యాడు. అలాగే కమిటీ కుర్రోళ్లు సినిమాతో తొలి పరిచయంలోనే దర్శకుడిగా మంచి మార్కులు కొట్టేశాడు యదువంశీ. ఆ తర్వాత శ్రీవిష్ణు నటించిన ఓం భీమ్ బుష్ సినిమాతో దర్శకుడిగా మెప్పించాడు డైరెక్టర్ హర్ష.

## ప్రతిరోజు క్యారెట్ తినడం వల్ల కలిగే లాభాలు ఇవే..!



క్యారెట్‌లో పోషకాలు అనేకం ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. క్యారెట్‌లో బీటా కెరోటిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. క్యారెట్ తింటే వయస్సు ఆధారిత సమస్యలు రావు. క్యారెట్‌లో విటమిన్ సి కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. క్యారెట్ తింటే ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తి శరీరానికి లభిస్తుంది. క్యారెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా మార్చుతాయి. క్యారెట్‌లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. క్యారెట్ తింటే మలబద్ధకం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. క్యారెట్ తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యారెట్ తింటే కొలెస్ట్రాల్ కరుగుతుంది. ధమనులు ఆరోగ్యంగా మారుతాయి. రక్తప్రసరణ మెరుగుపడుతుంది. క్యారెట్‌లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన ఫీల్ అందుతుంది. క్యారెట్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి. క్యారెట్ తింటే బరువు తగ్గొచ్చు.
క్యారెట్‌లో ఉండే ల్యూటిన్, జియాంక్సితిన్ మెదడుకు మేలు చేస్తాయి. క్యారెట్ తింటే అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడుతుంది. క్యారెట్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు దీర్ఘకాలిక సమస్యలను దూరం చేస్తాయి. క్యారెట్ తింటే షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. క్యారెట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు స్కిన్ టోన్‌ను మెరుగుపరుస్తాయి. క్యారెట్ తింటే గ్లో పెరుగుతుంది.

## యూట్యూబర్‌లు ఆదాయంపై ఎంత పన్ను చెల్లించాలి?




ఇకపై కేవలం వీడియో షేరింగ్ ప్లాట్‌ఫారమ్ కాదు. బదులుగా అది గొప్ప ఆదాయ వనరుగా మారింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో వ్యక్తులు వివిధ రకాల కంటెంట్‌ను పోస్ట్ చేస్తారు. వారు దాని ద్వారా చాలా డబ్బు సంపాదిస్తారు. చాలా మంది యూట్యూబర్‌లు చాలా డబ్బు సంపాదిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆ ఆదాయానికి పన్ను విధించదని కాదు. ఆదాయ వనరు పెరిగినప్పటికీ, అది ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం పన్ను విధిస్తారు. ఈ నియమం ఏమిటో చూద్దాం..యూట్యూబ్ ద్వారా వచ్చే ఆదాయాలు వాణిజ్య ఆదాయ కేటగిరీ కిందకు వస్తాయి. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం ఆదాయం కోటి రూపాయల కంటే తక్కువ ఉంటే, డిజిటల్ సృష్టికర్తలు ఆడిట్ లేకుండా %ఖ% రిటర్న్‌లను ఫైల్ చేయవచ్చు. ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే, రూల్ 6%ూా% ప్రకారం ఆడిట్ అవసరం. యూట్యూబ్‌లో వీరి సంపాదన కోటి కంటే ఎక్కువ. వాటిని రూల్ 44%ూదీ% కింద ఆడిట్ చేయడం తప్పనిసరి. ఈ పనిని ఆడిటర్, చార్టర్డ్ అకౌంటెంట్ చేయాల్సి ఉంటుంది. మొత్తం ఆదాయం నుండి అన్ని మొత్తాలను తీసివేసిన తర్వాత మిగిలి ఉన్న మొత్తాన్ని నికర పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం అంటారు. ఒకరి పన్ను బాధ్యత రూ. 10,000 కంటే ఎక్కువ ఉంటే, అతను ముందుగా పన్ను చెల్లించాలి. ఈ అడ్వాన్స్ ట్యాక్స్ ఏడాదికి నాలుగు సార్లు వసూలు చేస్తారు. జూన్ 15 వరకు 15 శాతం, సెప్టెంబర్ 15 వరకు 45 శాతం, డిసెంబర్ 15 వరకు 75 శాతం, మార్చి 15 వరకు 100 శాతం. భారతదేశంలో %శీబుబఎవ% నుండి వచ్చే ఆదాయం 18 శాతం చొప్పున %+ూ%కి లోబడి ఉంటుంది. యూట్యూబర్స్ %+ూ% రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అతని ఛానెల్‌లో ప్రకటన ద్వారా వచ్చే ఆదాయంపై కాలానుగుణంగా జీఎస్టీ వంటి రిటర్న్‌ను సమర్పించాలి. యూట్యూబ్ సంపాదించే వ్యక్తి 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నట్లయితే, సృష్టికర్త ప్రత్యేక పన్ను పరిశీలనల పరిధిలోకి వస్తారు. అతని ఆదాయాన్ని తల్లిదండ్రుల పన్నులో కలపకుండా ప్రత్యేక అంచనాపై పన్ను విధిస్తారు. మీరు యూట్యూబ్ నుండి సంపాదిస్తున్నట్లయితే మీరు పన్ను ప్రణాళికను కూడా చేయాలి.

## డబ్ల్యూటీసీ ఫైనల్‌కి చేరిన దక్షిణాఫ్రికా.. మరి భారత్ సంగతేంటి?




ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడవ ఎడిషన్ ఫైనల్ రేసు ఉత్కంఠగా సాగింది. ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ టిక్కెట్ కోసం మూడు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. తాజాగా దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్ రేసులో దూసుకెళ్లింది. దక్షిణాఫ్రికా తొలి టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను 2 వికెట్ల తేడాతో ఓడించి %ఔజ% ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. థెంబా బావుమా నేతృత్వంలోని జట్టు పాకిస్థాన్‌పై ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో కేవలం 2 వికెట్ల తేడాతో విజయం సాధించి తొలిసారి టైటిల్ మ్యాచ్‌కు టిక్కెట్‌ను బుక్ చేసుకుంది. సెంచూరియన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు, కగిసో రబడ, మార్కో జాన్సన్ 9వ వికెట్‌కు అజేయంగా 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో దక్షిణాఫ్రికా ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించింది. గెలిచిన మ్యాచ్‌లో ఓడిపోయిన పాకిస్థాన్ సిరీస్‌ను కోల్పోయింది. రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో ఒకే ఒక్క మ్యాచ్ గెలిచినా, ఆఫ్రికా జట్టు %ఔజ% ఫైనల్స్‌కు చేరుతుంది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన దక్షిణాఫ్రికా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరుకోవడంలో సఫలమైంది. రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్‌ను 237 పరుగులకు ఆలౌట్ చేసిన దక్షిణాఫ్రికాకు 148 పరుగుల విజయ లక్ష్యం ఉంది. లక్ష్యం చిన్నదే కావడంతో దక్షిణాఫ్రికా సులభంగా గెలుస్తుందని అందరూ భావించారు. కానీ పాకిస్థాన్ పేసర్లు అబ్బాస్, ఖుర్రం షాజాద్ 19 పరుగులకే 3 వికెట్లు పడగొట్టి ఆఫ్రికాకు ఆరంభంలోనే షాక్ ఇచ్చారు. అయితే ఇక్కడి నుంచి జట్టు ఇన్నింగ్స్‌ను చేజిక్కించుకున్న ఐడెన్ మార్క్రామ్, కెప్టెన్ తెంబా బావుమా నెమ్మదిగా జట్టును విజయతీరాలకు చేర్చారు. నాలుగో రోజు ఈ జోడీ 27 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. కానీ ఈసారి అటాక్ చేసిన మహ్మద్ అబ్బాస్ మార్క్రమ్ వికెట్ తీశాడు. దీని తర్వాత కూడా కెప్టెన్‌గా ఆడిన తెంబా బావుమా జట్టును 96 పరుగులకు చేర్చాడు. దక్షిణాఫ్రికా విజయానికి 52 పరుగులు చేయాల్సి ఉంది. జట్టు వద్ద ఇంకా 6 వికెట్లు ఉన్నాయి. అయితే ఇక్కడ కెప్టెన్ బావుమా చేసిన తప్పిదంతో జట్టు ఇన్నింగ్స్ తడబడింది. అబ్బాస్ బంతిపై అనవసరంగా భారీ షాట్‌కు వెళ్లి బావుమా వికెట్‌ను కోల్పోయాడు. దురదృష్టవశాత్తు ఆ దశలో బావుమా నాటౌట్‌గా లేరు. కానీ అంపైర్ ఇచ్చిన నిర్ణయాన్ని సమీక్షించకుండా బావుమా పెద్ద తప్పు చేశాడు. ఎందుకంటే రివ్యూలో బంతి అతని బ్యాట్‌కు బదులుగా బావుమా తొడ ప్యాడ్‌కు తగిలిందని స్పష్టమైంది. ఇక్కడి నుంచి అబ్బాస్ ధాటికి దక్షిణాఫ్రికా తర్వాతి 11 బంతుల్లో 3 వికెట్లు కోల్పోయింది. వరుస బంతుల్లో డేవిడ్ బెడింగ్‌హామ్, కార్బిన్ బోష్‌లను అవుట్ చేయడం ద్వారా అబ్బాస్ మొదటిసారిగా ఒక టెస్టులో 6 వికెట్లు తీశాడు. దీంతో దక్షిణాఫ్రికా కేవలం 99 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. అయితే ఇక్కడి నుంచి మార్కో జాన్సన్-కగిసో రబడ చిరస్మరణీయ భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించారు. వీరిద్దరూ అబ్బాస్ సహా పాక్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొని జట్టును విజయానికి చేరువ చేశారు. విజయం చేరువయ్యాక రబడ గేర్ మార్చి బౌండరీల వర్షం కురిపించాడు. అమెర్ జమాల్ ఒకే ఓవర్లో 11 పరుగులు చేశాడు. ఆపై యానాస్ అబ్బాస్ బంతిని బౌండరీ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. రబడ 26 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, జాన్సన్ 16 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇది ఇలా ఉంటే టీమిండియా 55.88 విజయ శాతంతో 3వ స్థానంలో ఉండగా ఆసీస్ 58.89 విజయ శాతంతో రెండో ప్లేస్‌లో ఉంది. టీమిండియా %దీ+ు% ట్రోఫీని గెలిస్తేనే ఫైనల్‌కి వెళ్తుంది

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..